**1984 ఉగాది సస్పెన్స్ కథల పోటీలో సాధారణ ప్రచురణకు ఎన్నికైన కథ**

గాల్లో ఎగిరిన వాహనం క్రింద పడబోతోంది!

బాంబా? బొరుసా?

ఓ క్షణం అందరి కళ్ళు దాని మీద పడ్డాయి....!

........

........

* * * *

"వందే మాతరం సుజలాం...సుఫలాం....లేలే... లే నా రాజా.... చూస్కో.... వేస్కో....కాస్కో....మా తరం....నా రాజా.... వేస్కో.... వందే....లేపమంటావా....కాస్కో...."పంచాయతీ ఆఫీసు చౌరస్తా దగ్గర మైక్రోఫోన్లు గోలగోల చేస్తున్నాయి.

ఒకరి పాటకన్నా మరొకరి పాట విని పించాలని 'వాల్యూమ్'లు పోటీపడి పెంచ డంతో ఆ వూరు మొత్తం ఆ ధ్వనులతో ప్రతిధ్వనిస్తోంది.

చౌరస్తా దగ్గర చేరిన కుర్రకారు పుస్తా హానికి అవధులు లేవు.

ఎందుకంటే— 'బడి' లేదు.

అసలు 'బడి' అంటేచాలామందికి తెలీదు.

పాఠశాల రాత్రి 'మద్య'శాలగానూ. పగలు 'ప్రచారశాల'గానూ వుపయోగపడ్తోంది రాజుగారికి.

రాజుగారు దాదాపు పదేళ్ళ నుంచి ఏక ఛత్రాధి పత్యంగా ఆ గ్రామ రాజ్యాన్ని ఏలుతున్నారు.


ప్రస్తుతం 'ఎలక్షను' జరగబోతున్నాయి!

రాజుగారి దృష్టిలో 'ఎలిచ్చన్లు' దండగని... ఎందుకంటే ప్రతి ఐదు సంవత్సారాలకో సారి జనం మధ్యలోకెళ్ళి 'అవి చేస్తా. ఇవి చేస్తా' అన్చెప్పడం. చెప్పినవే చెప్పడం ప్రచారానికి డబ్బు తగలెయ్యడం 'టైమ్ వేస్టు' అనిపిస్తోంది. కాని తప్పదు.

తను 'తాను'గా నిలబడాలంటే ఆ మాత్రం 'రిస్కు' తప్పదని ఆయనకి తెలుసు.

# యుద్ధపర్వం

మూర్తిరాజా, ఎ.వి.వి.యస్
యస్. ప్రసాద్.




ఒకరిమీద మరొకరికి కోపం....

ఒకరికి మరొకడితో పోటీ—

అనుక్షణం ప్రతినిత్యం ప్రపంచమంతా పరుగు పందాలు!

గెలుపుకోసం ఆరాటాలు .

ఉదయం తొమ్మిది కావొస్తోంది.

తెలిసిన కొద్దిమందికి ప్రస్తుతం 'బడి' లేదు.

ఆ వూళ్ళో 'బడె'క్కడుందో కనుక్కో పతంచరిత్ర పరిశోధకులకి కూడాఅసాధ్యం.

ఎందుకంటే ఎవరు ప్రెసిడెంటు అయితే. వాళ్ళ 'గొడ్లు' వుంటుంటాయి. ప్రస్తుతానికి ఆ

అయితే ఈసారి "ఎలచ్చన్లో" పోటీ వుధృతంగా వుంది. ప్రెసిడెంట్ పదవికి నల్గురు పోటీ చేస్తున్నారు. రాజుగారితో కలిపి.

ఆయనకీసారి మరీ బెంగగా వుంది.

ప్రత్యర్థులు సామాన్యమైనవాళ్ళు కారు మరి!

ఆయనకి మహా 'యిది'గా వుంది.

"ఎలచ్చన్లు" రాజుగారికి బెంగగా వుంటే ఆ వూళ్ళో ముఖ్యంగా 'వాడో'ళ్ళకి పండగ. సంవత్సరంలో ఎన్ని పండగ లుంటాయో వాళ్ళకి తెలీదు. ఎన్నికలప్పుడు మాత్రం వారం.... పదిరోజులు 'పెద్ద' పండగ. ఆ రోజుల్లోనే కడుపునిండా తిండి.. కావాల్సినంత సారా, కొన్ని రూపాయలు.. అదృష్టముంటే 'బట్ట'లు కూడా దొరుకు తాయి. అందుకే ఆ వారమే వాళ్ళకి వుగాది! సంక్రాంతి!

వాళ్ళ హడావిడి అలా వుంటే, అభ్యర్థుల ఆలోచనలు మరోలా వున్నాయి.

... ... ........

పాటల సమ్మేళనాన్ని చీల్చుకుంటూ సన్నాయిమేళం వినిపించడం ప్రారంభిం చింది. రాజుగారు, ఆయన అనుచరులు సన్నాయిమేళంతో పాటే నడిచివస్తున్నారు.

"దేవుడ్ని" పల్లకిలో వూరేగిస్తున్నారు.

ప్రతి యింటి ముందు ఆగి, ఆ యింటి వాళ్ళని పేరుపేరునా పిల్చిమరీ తనే స్వయంగా యిస్తున్నారు రాజుగారు 'ప్రసాదం'. ప్రసాదం క్రింద రాజుగారి గుర్తు తాలూకు కాగితం వుంటుంది. అది వేరే విషయం!

అలా గూడెందాకా సాగింది వూరేగింపు!

"పోలయ్య .... పోలయ్య...." అంటూ పిలవసాగారు రాజుగారు. బైటికొచ్చిన పోలయ్యని చూసి "'మన' గూడెం వోళ్ళం దర్ని పిలుచుకురా. పెసాదం యియ్యాలా... సాచ్చాత్తు బగమంతుడి పెసాదం" అన్నారు రాజుగారు.

వచ్చిన వాళ్ళందర్ని పరామర్శించి వరుసగా 'పెసాదం' యిచ్చి "మరి నాకే వోటెయ్యాలా" అన్జెప్పి వో ముసల్దాన్ని వో ముసలోడ్ని కౌగలించుకోవడమే కాకుండా, వాళ్ళతో పంక్తి భోజనం చేసి (ఆ తరువాత దోక్కుని) ఓ చంటిపిల్లాడ్ని ముద్దెట్టుకుని....

మర్నాడు- ఆ వూరి గోడలనిండా ముసిల్దాన్ని, ముసిలోడ్ని కౌగలించుకున్న ఫోటో క్రింద 'మనమంతా కలిసుండాల' అని, పంక్తి భోజనం ఫోటో క్రింద "తమ్ముడు, భయమేలా నేనుండగా" అని.... పిల్లాడ్ని ముద్దెట్టుకున్న ఫోటో క్రింద "నేటి పిల్లలే రేపటి నాయకులు" అని వ్యాఖ్యలు యింకా చాలా చాలా పోస్టర్లు అతికించబడి వున్నాయి.

గూడెంలో ప్రతి మనిషి అదే చర్చ!

సాయంత్రం రాజుగారేర్పాటు చేసిన సమావేశానికి యిసుకవేస్తే రాలనంత జనం వొచ్చారు.

ప్రత్యర్థులు కొయ్యబారిపోయారు. ముఖ్యంగా శేషయ్య! మిగతా యిద్దరూ గిరిబాబు, శీనయ్య మామూలుగా వున్నారు. అయితే రెండు 'కళ్ళు' ప్రత్యేకంగా గమనిం చాయని తెలీదు.

'హరి నీ దుంపతెగ' అనుకున్నాడు శేషయ్య. ఆ వూళ్ళో రాజుగారితో ప్రతి విషయానికి పోటీపడేది శేషయ్యే.

'దొంగ బత్తి, దొంగ ప్రేమ! ఈ సంగతి చూస్తా'నంటూ ఏం చేయాలా అని ఆలో చించసాగ్గాడు శేషయ్య.

* * *

మర్నాడు!....

శేషయ్య తన సహచరులతో కలిసి 'వాడ' కేసి- అదే 'గూడెం' కేసి బయలు దేరాడు

నిజానికి వూళ్లో వోట్లకి రెట్టింపు వోట్లు గూడెంలోనే వున్నాయి. శేషయ్య అందుకే తెల్లారగానే గూడెంలో తయారయ్యాడు.

ప్రతి గుడిసె దగ్గరకి వెళ్ళి వాళ్ళని 'ఆప్యాయంగా' పలకరించి తన యింటికి సాయంత్రం 'భజన'కి రమ్మని, ఆ తరువాత భోజనాలు తనింట్లోనే అని చెప్పి, వాళ్ళం దర్ని తీసుకురావల్సిన బాధ్యత వో 'పెద్దాడి' మీద వదిలిపెట్టి వెళ్ళాడు.

సాయంత్రం అయ్యేసరికి శేషయ్య లోగిలి జనంతో నిండిపోయింది! పక్క వూరి నుంచి వచ్చిన 'భజన' బృందం సినిమా పాటల సరళిలో భక్తిపాటలు పాడి 'పామరులను' రంజింపచేశారు.

మధ్యలో శేషయ్య వో సారి తన గురించి మాట్లాడేడు.

"తనకే వోటు వెయ్యమని. తన్ను ఎన్నుకుంటే భగవంతుడికి సర్వసుఖాలు యియ్యమని 'రికమండేషన్' చేస్తానని, స్వర్గాన్ని సృష్టిస్తానని ........" యింకా చాలా చెప్పేడు.

జనం 'గొర్రె'ల్లా తలూపారు!

ఆ రోజు రాజుగారి దగ్గర కాగితాలు, జిగురు, ఇద్దరు ముగ్గురు పంత రాయుళ్ళు తప్ప ఎవరూ లేరు-రాజుగారు అవమానంగా ఫీలయారు. శేషయ్య మీద 'దెబ్బ' తీయాలని, 'జనమంద'ని తన వైపు మళ్ళించుకోవాలని తీవ్రంగా ఆలోచిస్తున్నారు.

ఇలా జరుగుతుందని తనకి ముందే తెలుసన్నట్టుగా వో రెండు 'కళ్ళు' తమలో తామే నవ్వుకున్నాయి!

* * *

మర్నాడు—

గూడెం వాళ్ళకి రహస్యంగా వో కబురు తెలిసింది.


ఈసారి తనని అడ్డుకొనే వాళ్ళెవరు లేరని రాజుగారు ధైర్యంగా మీసం మెలి వేశారు.

సాయంత్ర "పొలో" మంటూ జనం రాజు గారింటికి చేరారు.

ఆ జనాన్ని చూసిన శేషయ్యకి నోట మాట రాలేదు. రాజుగారు ఏం మంత్రం వేశారో కానీ గూడెం జనమేకాక వూళ్ళో వాళ్ళు కూడా రాజు గారింటికే చేరారు.

దివాణం లాంటి రాజుగారి లోగిలి కిట కిటలాడిపోయింది. సూది పడేసినా వినపడే టంత నిశ్శబ్దంగా వూపిరి బిగపట్టి మరీ చూస్తున్నారు జనం.

"ముక్తికన్నా రక్తి గొప్పది" అనే సూక్తిని దృష్టిలో పెట్టుకొని రాజుగారు గోదావరి ఎతలెక్కడో దూరంగా జీవితం



గడుపుతున్న "రంగసాని" మేళానికి కబురంపించారు.

"జుమ్మకు జుమ్" అంటూ రకరకాల కోడాల్లో జనాన్ని వెర్రెత్తించే రీతిలో పైట సర్దుకోడాలు. అసందర్భంగా చీర లెత్తడం. క్రిందపడి మీదపడి. వంగి. కూర్చొని., కళ్ళుకొట్టి. పెదవులు బిగించి- "వేయి వర్ణనలేల? ఓసారి చూడక-!" కన్నుల పండుగగా కుర్రకారు 'జన్మసార్థక మెందని'. ముసలి జనం 'పాత ఖుషీ రోజుల్ని' తల్చుకొని లొట్టలేసుకోవడం. 'మేళం' మొత్తానికి రక్తి కట్టింది.

రాజుగారి మాటలు రత్నాల్లా తోచాయప్పుడు జనానికి. ముఖ్యంగా "తను ఎన్నికైతే మీ బ్రతుకులు రోజూ ఇలాగే ఖుషీగా గడుస్తాయన్న" మాట మరీనూ!

శేషయ్య అనుచరులుకూడా ఏదో వంక చెప్పి తనవైపు రావడం చూసి రాజుగారి ఆనందానికి హద్దులు లేకుండా పోయాయి.

"ఈ ఓట్లన్నీ తనకే" ఓ క్షణం పెదాల మధ్య గర్వంగా చిరునవ్వు మెరిసింది.

శేషయ్యకైతే మతేపోయింది గిరిబాబు. శీనయ్య ఏం ఆలోచించుకున్నారో ఎవరికీ తెలీదు.

శేషయ్య మళ్ళీ ఆలోచనలో పడ్డాడు.

రాజకీయమంటే ఇంతే! తను ఎత్తుకి పైఎత్తు వెయ్యాలి.

* * *

"బాబు! అమ్మలారా! అక్కలారా! అన్నలారా! తమ్ముళ్ళారా! చెల్లెళ్ళారా...." నేడే చూడండి గొప్ప పౌరాణిక చిత్రం 'రామాయణం' శేషయ్యగారి వీధిలో. రాత్రికి భోజనాలక్కడే. తప్పక దయచేసి మీ జన్మలు తరించుకోండి". రిక్షాలో లౌడ్ స్పీకర్ పెట్టి వూరు వూరంతా ప్రచారం జరుగుతోంది. మరోవైపు నుంచి వేరే రిక్షాలో రాజుగారి తాలూకు మనుషులు. "రంగసాని అండ్ పార్టీచే చింతామణి నాటకం" అంటూ గొంతుచించుకుని మరీ అరుస్తున్నారు.

ఆ సాయంత్రం రాజుగారి వాకిలిముందు జనం కుమ్ముకుంటున్నారు తాను ముందంటే తాను ముందని. శేషయ్యకి వూహించని దెబ్బ!

ఆ రాత్రికూడా శేషయ్యకి నిద్రలేదు.

"రంగసానినే' వెళ్ళకలశాడు. బాగా డిమాండ్ చేసింది. ఈ దారి లాభం లేదనుకున్నాడు శేషయ్య. మర్నాడు సాయంత్రానికి శేషయ్య ఇల్లు కిటకిటలాడింది. 'వేసోక్క చూసోక్క' గొప్ప శృంగార భరిత చిత్రం. మరో రెండుసినిమాలు వేస్తున్నామని ప్రొద్దున్నే 'ఢంకా' వేయించారు శేషయ్య మనుష్యులు.

రెండు రోజులకే రంగసాని డాన్సులు మొహం మొత్తాయి జనానికి. రాజుగారి శ్రమ బూడిదలో పోసిన పన్నీరైంది. రంగసాని గెంతులు, ఎగురుళ్ళు రాజుగారికే పరిమితం అయ్యాయి పాపం!

"ఛీ! పొండెహే" అన్నారు రాజుగారు. డప్పుల శబ్దాలు. గజ్జెల శబ్దాలు తలమీద సుత్తితో మొత్తినట్టుయి. వెంటనే చర్య తీసుకోవాలి.

ఎలక్షన్లు దగ్గరపడ్డాయి. మూడురోజులే వుంది సమయం. రేపు ప్రచారానికి ఆఖరి రోజు!

మర్నాడు జరిగే తతంగానికి తాను దగ్గరుండి జరిపించాలన్నంత హడావిడిగా వచ్చేవాడు సూర్యుడు.

ప్రొద్దున్నే రాజుగారు తన వాళ్ళతో కలిసి గూడానికి బయలుదేరాడు. గూడెం ముందర ఖాళీ స్థలంలో వో స్టేజి ఏర్పాటు చేయించారు.

ఒక్కసారి గుండె ఝల్లుమంది రాజుగారికి. తనింత వరకు హడావిడిలో పడి ఆలోచించనే లేదు. శేషయ్యొక్కడే కాదు తనకు ప్రత్యర్థి. గిరిబాబు. శీనయ్యలు


శ్రీ మహాలక్ష్మి వారి
వెరైటీ నవలలు
విడుదలయ్యాయి!
వేనోళ్ళ ప్రశంసించబడుతున్నాయి!

మల్లాది వెంకట కృష్ణమూర్తి
చిటికెల రాస్కెల్ (పల్లకి సీరియల్)....రూ.20/-
మృత్యువాగుడు ......రూ.15/-
'వీరా' లక్ష్మి
ప్రేమ మందిరం ......రూ.20/-
ఎస్.ఆర్.నంది
నైమిశారణ్యం ......రూ.25/-
వేల్పూరి సుభద్రాదేవి
వెలుగు నీడలు ......రూ.17/-
అడ్వాన్సుతో పాటు నేడే మీ ఆర్డర్లు పంపండి!

వీరు చదివారా?
మల్లాది వెంకటకృష్ణమూర్తి - కొత్త నత్యవు - రూ.15/-
ఎస్.ఆర్.నంది - సిగ్గు సిగ్గు ......రూ.25/-
వసుంధర - ఆటవికం ......రూ.15/-
బొమ్మిరెడ్డి అచ్చారావు (ఆ.ప.స. సీరియల్)
సాగర ఆలయ ......రూ.17/-
భమిడిపాటి రామగోపాలం - స్వర్ణరేఖ ... రూ.12-50
మల్లాది వెంకటకృష్ణమూర్తి (ద్వితీయ ముద్రణలు)
ఈ గంట గడిస్తే చాలు ......రూ.20/-
రేపటి కొడుకు ......రూ.15/-
Bach

శ్రీ మహాలక్ష్మి బుక్ ఎంటర్‌ప్రైజెస్
మ్యూజియం రోడ్, గవర్నర్ పేట, విజయవాడ-2 Ph: 63322

కూడా. అసలు వాళ్ళిద్దరు ఏ ధైర్యంతో పోటీచేస్తున్నారో ఆయనకి అర్థంకాలేదు. తనకి తెలీకుండా వాళ్ళకి ఎంత మెజారిటీ వుందో?

కాళ్ళు చేతులు ఆడలేదు. ఇప్పుడే మను కొని ఏం లాభం?

పోటీ గట్టిగానే వుంది. కానీ ఆయనకి చాలా ఆశ్చర్యంగానే వుంది. శేషయ్యా, తామూ జనాన్ని ఆకట్టుకోవడానికి యింత అవస్థలు పడుతుంటే మిగతా యిద్దరూ ఏ మాత్రం కనీసం ప్రచారం కూడా లేకుండా అంత ధైర్యంగా ఎలాగ తిరుగుతున్నారో?

సరే. ఇప్పుడవన్నీ అనవసరం? తన విషయం చూసుకోవాలి ముందు!

రాజుగారు ఏర్పాటు చేసిన సే ३ కి కొంత దూరంలో శేషయ్య స్టేజి ఫం .

శేషయ్యకూడా ఆడుర్గాగానే వుంది. జనం ఏక్షణం ఎలా తిరుగుతారో వూహించడం కష్టం. ఈ వొక్కరోజు కూడా తనవైపు తిప్పుకోగల్గితే తనకి ఫరవాలేదు. రాజుగారు. శేషయ్య ఇలా ఆలోచనల్లో వుంటే వాళ్ళ మనుషులు తెచ్చిన కబురు విని ఉలిక్కిపడ్డారు. గూడేనికి దగ్గర తాము సభ పెడదామనుకుంటే వూళ్ళో గిరిబాబు పెటిన సభకి జనం వెళ్తున్నారట!

అప్పుడే జండా ఎగరెయ్యడం, వచ్చిన జనానికి ప్రొద్దున్నే కాఫీ. ఉప్మాలు అందించటం. వాళ్ళు గిరిబాబు చెప్పిన వుపన్యాసం వినడం.........

అవాక్కయిపోయారు రాజుగారు. శేషయ్యానూ. ఈ లోపల రహస్యంగా మరో విషయం తెలిసింది.

వెంటనే సభ సంగతి ఎలా వున్నా రాజుగారు. తన అనుచరులతో గుసగుసలాడారు.

ఇదంతా చూస్తున్న శేషయ్య అనుమానం మరింత ఎక్కువైంది. తను తన వాళ్ళని పోగేసి ఏంచెయ్యాలా అని చర్చలోపడ్డాడు. రాజుగారి మనుషులు దాటిపోతున్న వాళ్ళని ఆపి. వాళ్ళకి తమ గుర్తు బ్యాడ్జీలు తగిలించి వాళ్ళ చెవుల్లో రహస్యంగా వూది పంపిస్తున్నారు.

పదయ్యేసరికి గూడెంలో ముప్పావు జనం రాజుగారింట్లో భోజనాలు చేస్తున్నారు. రకరకాల పిండివంటలు. గూడెం జనం తినగలిగినవి తిని కొన్ని మూట కట్టుకొని బైటికొచ్చేస్తుంటే గుమ్మంలో వాళ్ళని ఆపి తాంబూలం యిచ్చారు. తాంబూలంలో రెపరెపలాడుతున్న కొత్త నోట్లని చూడగానే వాళ్ళ ప్రాణాలు లేచొచ్చాయి. తమ గూడెం వోట్లన్నీ రాజుగారికే అని గూడెం తరుపున వో ముసలాడు రాజుగారికి వాగ్దానం చేశాడు.

గూడెం జనం త్రేపనుని త్రేన్చుకుంటూ పంచాయతీ చౌరస్తా దగ్గిరికి వచ్చేసరికి శీనయ్య వూరేగింపుగా తన సహచరులతో వాళ్ళని కలిసి గూడెం దాకా నడిచి దారిలో "గాంధీగారికి జై" అంటూ గూడెంలో వున్న వో బూజు పట్టిన గాంధీ విగ్రహానికి దండవేసి చప్పట్లుకొట్టించుకొని "తెలుగు వీర లేవరా" అని కోరస్‌గా అందరి చేతా పాడించాడు. ఆ తరువాత జనాన్నుద్దేశించి మాట్లాడి "మీ ఆనందమే నా ఆనందం" అంటూ "ఇప్పుడు మీ కోసం వినోదం" అని ముగించేడు.

మేళం గెంతులు ప్రారంభమయ్యాయి! అంతే. అసలే పీకలదాకా తినేసివున్నారేమో 'మేళం' వాళ్ళు వాయించే డప్పులకి. మరపప్పు (ఒక వాయిద్యం) శబ్దాలకి వాళ్ళు పులకరించిన గూడెం జనం రోమాలు నిక్కపొడుచుకొని. నరనరాల్లో ఆ శబ్దాలకి చలనం కలిగేసరికి మేళంతో పాటు ఎగరడం ప్రారంభించారు.

పిచ్చి పిచ్చిగా గంతులు వేస్తున్నారు. అరుపులు. కేకలు, ఈలలతో గగ్గోలెత్తిపోయింది ఆ ప్రదేశం.


తెలుగు సాహితీ పాఠకుల పంట!
టీనేజర్స్ (యువతీ యువకుల)
కలల పంట!
1973 సంవత్సరపు నవలగా పేరొందిన
హిమజ్వాల 1984 అద్వితీయ ముద్రణ!




1,2 భాగాలుగా
వెలువడుతోంది.
650 పేజీలు రూ.45/-
ప్రచురణకు ముందే
కొనుగోలు సౌకర్యంతో
రూ.40/- M.O. పంపి
రూ.4/- ఆదా చేయండి.
ఈ సౌలభ్యం డిశంబర్ 15
వరకు మాత్రమే!
పుస్తకాలు (1,2 భాగాలు)
మిగిలిన రూపాయికి
V.P.P లో పంపుతాము.

నవజ్యోతి పబ్లికేషన్స్
ఏలూరురోడ్, విజయవాడ-2.
ఫోన్: 74005.



మీకు బేబి/బాబు కావాలా



ఆపరేషను, ఇతర వైద్య చికిత్సలతో నిరాశచెందిన సోదర, సోదరీ మణులు అనేకులు మా సలహాలచే సంతానవంతులయి ఇచ్చిన యోగ్యతాపత్రములు గలవు.
స్త్రీ. పురుష వంధ్యాదోష నివారణా నిపుణులు.
వివరములు ఉచితం
పోస్టు ద్వారా చికిత్స గలదు.. ఈ మాసము లో స్వయముగా సంప్రదించుటకు

— తెనాలి —
గురువారం
ఆదివారం
మధ్యాహ్నం.. గం. 12-00 నుండి
సాయంత్రం.. గం. 5-00 వరకు

— విజయవాడ —
మంగళవారం
బుధవారం
శనివారం
మధ్యాహ్నం.. గం. 12-00 నుండి
సాయంత్రం.. గం. 5-00 వరకు

శ్రీ నాగార్జున మూలికా కుటీరం
రైల్వే స్టేషన్ వద్ద.., రామాలయం వీధి, తెనాలి. 522 202..
7 వ లైను కేదారేశ్వరపేట, విజయవాడ. 520 003..

ఈ సంగతి తెలిసిన రాజుగారికి గుండె దడదడ లాడింది 'కొంపదీసి వాడికేస్తారా వోట్లు! వెయ్యరు! ఎలా వేస్తారు? తనకి మాటిచ్చారు కూడాను. ఏదో వుత్సాహంతో గెంతుతున్నారు. అంతే! అంతే!' సర్దుకున్నారు రాజుగారు. సమయం దగ్గర పడుతోంది.

'సాయంకాలం వాళ్ళని పట్టగలిగితే రేపెలాగూ ప్రచారం జరగదు కాబట్టి సరిపోతోంది.'

శేషయ్య కూడా తీవ్రంగా ఆలోచిస్తున్నాడు.

అసలు ఈ జనానికి ఏది నచ్చుతుందో? ఏం ఆకర్షిస్తుందో? నిర్ణయించడానికి ఎంత అనుభవం చాలదు.

జనం నాడి తెల్సుకోవడానికి చేసే ప్రయత్నాలు వెర్రితనమేమో అనిపిస్తోంది.

"సరే చూస్తాను. ఈ ఒక్కరాత్రి వాళ్ళని 'వూఁ' అనిపిస్తే రేపటి సంగతి చూసుకోవచ్చు.' రకరకాల ఆలోచనలతో శేషయ్య కుస్తీపడుతున్నాడు. ఆయన అవస్థ ఆ 'కళ్ళు' చూస్తున్నాయి.

"నమస్కారం శేషయ్యగారూ" ఉలిక్కిపడ్డాడు శేషయ్య.

ఎదురుగా.... ఆ వ్యక్తి.

"ప్రస్తుతం నా మెజారిటీ ఇది. అయితే మీరు మంచివారని మీ దగ్గరకొచ్చాను. మీరు వూఁ అంటే మీతో కలుస్తాను."

తప్పనిసరిగా శేషయ్య చేయికలిపాడు.

సాయంత్రమయింది.

ప్రొద్దున రాజుగారి యింట్లో భోజనం చేసి శీనయ్య మేళానికి తోడుగా చిందులేసిన గూడెం జనం యిళ్ళకు చేరి ఒళ్లెరుగక నిద్రపోతుంటే హఠాత్తుగా రేగిన కలకలానికి మెలకువ వచ్చి చూస్తే గిరిబాబు మనుషులు టీ, టిఫిన్ సప్లయి చేస్తూ కనిపించారు.

వూళ్ళో జనం మాత్రం ఈ హడావిళ్ళన్నీ తమాషాగా చూస్తూ నవ్వుకుంటున్నారు.

ఎవరు గెలుస్తారో?

జనాల్ని ఆకర్షించడానికి చేసే ప్రయత్నాలు మాత్రం చివరి నిముషం వరకు చేస్తూనే వున్నారు అభ్యర్థులు.

ఆ రాత్రి రాజుగారి పెరటోనూ, శేషయ్య లోగిలిలోనూ, శీనయ్య ఇంటికగ్గర, గిరిబాబు మేడ వెనుక సారాపీపాలు ఖాళీ అయ్యాయి.

సందడి సద్దుమణిగాక వో రెండు 'కళ్ళు' గూడెం కేసి నడిచాయి. తాగేసి మత్తులో పడున్న జనాన్ని చూసి లాభం లేదనుకుని వెనక్కి వెళ్ళిపోయాయి.

తెల్లవారింది!

ఆ రోజు ప్రచారం జరుగదు. కానీ లోలోపల జరుగుతుందేమో అనిపిస్తుంది.

క్రితం రోజు వరకు జరిగిన ఎన్నికల సంరంభం ఆ రోజు లేకపోవడంతో వూరే చిన్నబోయింది.

రాత్రి బాగా పొద్దుపోయిన తర్వాత 'ఆ రెండు కళ్ళు' గూడేనికి చేరి గుసగుసలాడాయి.

రూపాయలు చేతులు మారాయి.

## హనీ *

యువతి దేవదేనా వచ్చి
లక్షల సంచి చూపించి,
మనీ కావాలా నీకు
హనీ కావాలా? అనడిగితే,
వాడైన రాయి పెట్టి
వాడి నెత్తి పగలగొట్టి
మనీ తీసికెళ్లి
హనీ కిస్తాను.

[ * మా మూడేళ్ల మనమరాలు]

—ఇస్మాయిల్

---

ఢిల్లీలో ప్రదర్శింపబడ్డ "గుడ్డి లోకం" నాటకం చూసేందుకు ఆరుగురు తెలుగు గవర్నర్లు హాజరవడం ఓ విశేషం! ఆ నాటకంలో ప్రముఖ పాత్ర నిర్వహించిన శ్రీ చిపుకుల రామమోహనరావు నటన గురించి "టైమ్స్ ఆఫ్ ఇండియా" మనంగా, గొప్పగా వ్రాసింది.

తెనాలి రామ విలాస సభలో జరిగే రిహార్సల్స్‌కి తండ్రితో హాజరవుతూ శ్రీ సి. రామమోహనరావు నాటక కళపట ఆకర్షితులైనారు. శ్రీ ముదిగొండ లింగమూర్తి, శ్రీ స్థానం, శ్రీ మాధవపెద్దిగారల సాంగత్యం, శిష్యరికంలో నటన గురించి రంగస్థలంపై తీసుకోవాల్సిన మెళకువల గురించీ తెలుసుకున్నారు. శ్రీ బి. యస్. ఆర్. శ్రీ ఆకుల నరసింహారావుగార్ల దగ్గర పద్యాన్ని అర్థవంతంగా, రాగయుక్తంగా చదవడం అలవడింది.

గుంటూరు జిల్లా, చిన పులివర్రులో మాతామహుల ఇంట 1927లో జన్మించిన శ్రీ రావుగారు, "శ్రీకృష్ణరాయబారం" నాటకంలో విదురుడుగా నాటకరంగ జీవితానికి శ్రీకారం చుట్టారు. తదాపి భక్త రామదాసు, కబీర్, ప్రతాపరుద్రీయం, బాలనాగమ్మ, వనాన్న, శాక్యసింహ నాటకాలు ఆడారు. అంచా తాతయ్యగారి బుర్రకథ దళంలో, కథకుడిగా, వంతపాటగాడిగా బుర్రకథలు విరివిగా చెప్పారు.

1948లో బాపట్లలో జాతీయ కళామందిర్ స్థాపించి శ్రీ వల్లమూడి సీతారామారావుగారి ప్రోత్సాహంతో తారాబలం, విశ్వం పెళ్ళి, రాబందులు మొదలైన సాంఘిక నాటకాలు ప్రదర్శించి తనదంటూ ఓ వ్యక్తిత్వాన్ని సంతరించుకున్నారు.

ఆంధ్ర నాటక కళాపరిషద్ పోటీలలో సాంఘిక నాటకాలలో ఉత్తమ కారెక్టర్ యాక్టర్‌గా అనేకసార్లు బహుమతి పొంద



డమేగాక, హరిశ్చంద్ర ఏకపాత్రాభినయానికి ఉత్తమ నటుడిగా బహుమతి పొందారు. శ్రీ బందాతో కల్సి చిత్రనళీయం, అల్లూరి సీతారామరాజు, పాదుక నాటకాలు, ఆంధ్రదేశంలోనేగాక, కలకత్తా, బిలాస్‌పూర్, ఖర్గపూర్ లాంటి ప్రదేశాల్లో ప్రదర్శనలిచ్చారు.

1957లో ఏషియన్ థియేటర్- ఢిల్లీ, భారతీయ నాట్య సంఘం సంయుక్తంగా నిర్వహించిన నాటక శిక్షణా విభాగంలో ఒకటిన్నర సంవత్సరాలు శిక్షణ పొందారు. ఢిల్లీలో శ్రీ కె. వెంకటేశ్వరరావుతో కల్సి దక్షిణ భారత నటీనట సమాఖ్య స్థాపించి, ఆకాశరామన్న, గుడ్డిలోకం, కప్పలు మొదలైన నాటకాలు ప్రదర్శించారు.

శ్రీ సుంకరకనకారావుగారి అరుణోదయ నాట్యమండలి, ద్వారా, విజయవాడ వచ్చి "యోగివేమన"లో వేమనగా నటించారు.

అంతకుముందే ఆకాశవాణి, విజయవాడ కేంద్రంలో లలిత సంగీత కార్యక్రమాలలో కళాకారుడిగా ప్రవేశముంది. పైగా 1960 నుంచి విజయవాడ, ఆకాశ

## శ్రీ సి. రామమోహనరావు

వాణి కేంద్రంలో కళాకారుడిగా ఉద్యోగంలో చేరారు. తెలుగు, సంస్కృత నాటకాలలో గాత్రధారిగా ప్రయోక్తగా ఎన్నో శ్రవ్య నాటకాలలో పాల్గొన్నారు. గ్రామస్థుల కార్యక్రమంలో 'కబుర్లు'లో 'బావగారి'గా లోకప్రసిద్ధులైనారు శ్రీ రామమోహనరావు.

రచయితగా, అయ్యప్ప, కన్యకాపరమేశ్వరి, భక్త శిరియాళ నాటకాలు వ్రాసి ప్రదర్శించారు. ముప్ఫయేళ్ళ నాటకరంగ చరిత్రగల శ్రీ రావుగారు మూడు వేలకు పైగా నాటక ప్రదర్శనలిచ్చిన కళాకారుడు.

శ్రీ రావు నెలవంక, ఆనందభైరవి చిత్రాలలో నటించారు.

—తారక రామారావు

ఏ మాత్రం హడావిడి లేని ఆ రాత్రి గిరిబాబు తృప్తిగా నిద్రపోయాడు.

* * *

పోలింగ్ మొదలయింది.

వూళ్ళోని రామాలయంలోనూ, అమ్మవారి గుళ్ళోనూ అభ్యర్థులు పూజలు చేయిస్తున్నారు.

ఎనిమిది.. తొమ్మిది.. కాలం సెకన్లని తినేస్తోంది. ప్రతి అభ్యర్థి తరపున రకరకాల వాహనాలు అందంగా అలంకరించబడి జనాన్ని పోలింగ్ బూత్ చేరుస్తున్నాయి. గూడెం వాళ్ళకి మహా సంతోషంగా వుంది. రిక్షాల మీద, బండ్ల మీద వెళ్ళడం, దారిలో అభ్యర్థుల నమస్కారాలు ఠీవిగా అందుకోవడం! "ప్రజలే ప్రభువులు" అన్నది కేవలం ఆ క్షణానికి మాత్రమే వాళ్ళ మొహాల్లో చూడవచ్చు.

పోలింగ్ ప్రశాంతంగా జరిగింది.

మర్నాడు కౌంటింగ్ ప్రారంభమైంది.

ఎవరు విజేతలు?

ప్రతి వ్యక్తిలోనూ ఆత్రం.... ఎదురు చూపు... వుత్కంఠ....

వున్నట్టుండి "రాజుగారు ముందున్నారు" అన్నమాట వినిపించింది.

"రాజుగారు జిందా........" పూర్తవకుండానే "శేషయ్యగారు ముందు" "శేషయ్య జిందా" .... గిరిబాబు ... శీనయ్య ....రాజుగారు ....శేషయ్య ....శీనయ్య .... గిరిబాబు రాజు....

కౌంటింగ్ చివరికొస్తోంది.

చౌరస్తా దగ్గర చేరిన జనంలో ఓ వ్యక్తి "రాజుగారు గెలుస్తారు" అన్నాడు. "కాదు శేషయ్య" అన్నాడు మరొకడు. "పందెం" "పందెం".

"ఎంతెంత?" "పది–పది రూపాయలు సరేనా".

"సరే".

పందెం కాసిన వ్యక్తి బలంగా ఒక నాణాన్ని పైకెగరవేశాడు. లౌడ్‌స్పీకర్ నుంచి "శీనయ్య, గిరిబాబు ఇద్దరూ డిపాజిట్లు కోల్పోయారు.... అయితే."

గాల్లోకెగిరిన నాణెం క్రింద పడబోతోంది! బొమ్మా? బొరుసా?

"....రాజుగారికి.... శేషయ్యగారికి...."

ఓ క్షణం అందరి కళ్ళు దానిమీద పడ్డాయి!

"సమానంగా వోట్లు వచ్చాయి. ఇప్పుడు వొకే వొక వోటు ఎవరినో ఒకర్ని గెలిపిస్తుంది? అందుచేత...."

క్రింద పడిన నాణెం గిరగిరా తిరుగుతోంది!

డియర్ పాఠకుడా! నీ వోటు ఎవరికి?

## రిజర్వేషన్లెందుకు?

రాజ్యాంగ నిర్మాతగా
ఆనాడే గ్రహించాడు
అంబేద్కరు
అణగద్రొక్కబడుతున్న
హరిజన్లకు
రిజర్వేషను అండ లేకుంటే
వాళ్ళ ఉనికి ఇంకా ఊరి పొలిమేరలే
బతుకు 'పైవా(కా)ళ్ళ'
చెప్పుకిందే అని!

('రిజర్వేషను'లో అక్కసును వెళ్ళగక్కిన బి. వేణుగోపాలకృష్ణగారికి సమాధానం)

— బి. వెంకట్రావు


# తల వెంట్రుకలు రాలుటకు కారణము పేన్లు.

పేన్లను, ఈర్లను నశింపజేయుటకు కెంజ్ వాడండి. సువాసనతోకూడిన పేన్లనాశిని యైన కెంజ్ హెయిర్ అయిల్‌ను వాడి మీ కేశములను కాపాడుకొనండి.



## కెంజ్

పేన్లనాశిని హెయిర్ అయిల్‌ను

దీనిలో ఈర్లను నశింపజేయు బెన్‌జోకెయిన్ ఉన్నది.




PHARM PRODUCTS

ఫార్మ్ ప్రొడక్ట్స్
ప్రైవేట్ లిమిటెడ్
తంజావూరు-613 007
తమిళనాడు

Chhaya/PP/415